# 1

# బైబిలు గూర్చి క్రైస్తవులు నమ్మేదేమిటి

క్రైస్తవులు నమ్మేదేంటి? ఈ ప్రశ్నకు లభించే జవాబులు ఒక దానికొకటి వేరు వేరుగా యుండవచ్చు, ఎందు చేతనంటే, వ్యక్తులు కూడా మత పరంగా ఆయా శాఖలకు చెందిన వారై యుంటున్నారు కాబట్టి. అయితే బైబిలు మాత్రం కొన్ని మూల సిద్ధాంతాలను నొక్కి వక్కాణిస్తుంది, వాటికి క్రైస్తవుడనని చెప్పకొంటున్న ప్రతి వ్యక్తి తలొగ్గాలిసిందే. ఈ పాఠ్యభాగం అనేక మూలాధారమైన అంశాలను మీతో చర్చిస్తుంది.

ప్రతి వ్యక్తి తన నమ్మకాలు ఎంతో వాస్తవాలు ఎంతో గంభీరమైనవి అని అనుకోవడం కాదు. మన నమ్మకాలు బైట ప్రభావాల వల్ల స్థిరపడుతుంటాయి, ఏదేమైనా కాలక్రమంలో మనకు తడుతున్న ఆలోచనకు మించి ఏదికూడ శక్తివంతమైనది ఉండదు అని అందరి నమ్మకం.[1] నమ్మకాలు అనేవి ఎంత శక్తి ప్రభావాలు గలవంటే, ఒక వ్యక్తి యొక్క గమ్యాన్ని నిర్థారించుతాయి (ఒక చరిత్రను కూడ ప్రభావితం చేసేవి) అని చెప్పడానికిగల కారణమేమంటే, తీవ్రవాదులకు వారి నమ్మకాలే సరైనవి, స్పష్టమైనవి అన్న నిర్ధారణ కలిగినందున ఆ నమ్మిక పేరున యితరులను చంపడానికైనా వెనుకాడడం లేదు. వారి వక్రీ కరింపబడిన నమ్మకాలే వారి బ్రతుకును వారి చావును సైతం శాసిస్తాయి.

ఒక వ్యక్తి ఎలా బ్రతుకుచున్నాడు, ఏం చేస్తున్నాడు అనే దాన్ని ఎలా గుర్తించ వచ్చునంటే అతడేమి నమ్ముచున్నాడో అన్న దాన్ని బట్టియే. మనిషి కూడా ఒక జంతు కంటే ప్రత్యేకమైన వాడేమి కాదు అని నమ్మే వాళ్ల ప్రవర్తన మనిషి దేవుని యొక్క స్వరూపమే అని నమ్మేవాళ్ళ ప్రవర్తన కంటే విభిన్నంగా యుంటుంది. ఈ లోకమంతా దైవసృష్టి కాదు. అది సహజంగా నిర్మించబడింది అంటూ నమ్మేవారి జీవితం మరియు ఈ సృష్టియంతయు దైవ నిర్మితం అని నమ్మేవారి జీవితం భిన్నంగా ఉంటుంది. బైబిలును, యేసుక్రీస్తును, పరలోకాన్ని, నరకాన్ని గురించి ఒక వ్యక్తి యొక్క అవగాహన, నమ్మకం ఎలావుంటుందో అతని నడవడికూడ అదే విధంగా వుంటుంది. క్రైస్తవ విశ్వాస నమ్మకాలు ఒక వ్యక్తి యొక్క జీవన శైలి, నీతి రూపురేఖలు, పద్ధతులు, దేవునికి యిష్టులుగా జీవిస్తూ సమృద్ధి జీవాన్ని జీవింప దోహదం చేస్తుంది.

ఈ పాఠ్య సరళిని అందించుటలో ఉన్న ఉద్దేశమేమనగా, ఆయా అంశాలమీద బైబిలు ఏమి బోధిస్తుందో సంక్షిప్తంగా తెలియజేయవలయునని మాత్రమే అనగా క్రైస్తవ్యం యొక్క మౌలిక విశ్వాసాలేమిటో అర్థవంతంగా సంపూర్ణంగా తెలియజేయుటయే. అందుచేత మొట్ట మొదటిగా చర్చించాల్సిన విషయం: *బైబిలు దేవునివాక్యం అని క్రైస్తవులు నమ్ముతారు.* దేవుని లేక క్రీస్తు మీద నమ్మకముంచడం కంటే బైబిలును నమ్మడం అంత ప్రాముఖ్యమైన విషయం కాదు. ఏది ఎలావున్నా ఈ విశ్వాసమనునది ఈ పాఠ్య సరళినిలో అన్ని అంశాలకంటే ముఖ్యమైనది. ఈ క్రింద పేర్కొనబడిన ప్రతి పాఠం బైబిల్ ఏమి బోధిస్తుందో దాన్నినొక్కి చెబుతున్నాయి. అంటే, బైబిలు అనగా దేవుని వాక్కు అని మొదటినుండి స్థిరపర్చుచున్నది. ఈ అంశం మనం చదువుతున్నా చదువబోతున్న పాఠ్య సరళిలో ఎంతో ప్రాముఖ్యమైనదై యుంటుంది. బైబిలు ఏం బోధిస్తుంది అనేదే. తద్వారా దేవుని వాక్యమైన బైబిలును గూర్చిన

పూర్తి అవగాహన మన మనస్సుల్లో పూర్తిగా స్థిరపడవలనని మా ఆకాంక్ష.

బైబిలు *ఏమీ* బోధిస్తుందో దానిని క్రైస్తవులెందుకు నమ్మాలి అనేది గాని లేదా దేవున్ని లేక క్రీస్తును ఎందుకు నమ్మాలి అనేది యిప్పటి మా చర్చనీయాంశం కాదు కాని – బైబిలు తనను గురించి తాను "ఏమి" చెప్పుకొంటున్నది దాని పట్ల మనం *ఎందుకు* శ్రద్ధ చూపాలో అన్న విషయమై మేము పట్టుదలతోవున్నాము, కాని "ఎందుకు" అనే విషయం కాదు.

బైబిలు కేవలం మనిషికి సంబంధించిన పుస్తకమని కొందరంటారు. బైబిలంటే పెద్ద గ్రంథమే, గొప్పపుస్తకమే గాని విలియమ్ షేకేస్ఫియెర్ స్వయంగా వ్రాసిన వ్రాతలకు మించిన దేమి కాదు అని వారు నమ్మువారు. ఇలాంటి అవగాహనగల వాళ్ళు బైబిలును కూడా షేక్స్ఫియెర్ వ్రాసిన నాటకాల పుస్తకాలవలె చదువతారు. జీవితం గూర్చిన నడవడి సూత్రాలను ఆసక్తితో దాంట్లో కనుగొనాలని అంటే గొప్ప తత్వ వేత్తలు గనుక జీవన విధాన సూత్రాలను వ్రాసిన వారి రచనలు చదివినట్లు చదువుతారు. ఏదిఏమైనా దైవిక నడిపింపును సూచించు గ్రంథంగా దానిని చదవరంతే.

బైబిలు ఏదోకొంత ప్రేరణతో మాత్రమే వ్రాయబడిందని కొందరు నమ్మేవారు. బైబిల్లో బోధింపబడుచున్న ప్రాముఖ్యమైన సత్యాలు అన్ని దేవుని ద్వారా బయలుపరచబడినవి అని నమ్ముతారు కాని మిగతావన్ని మానవ కల్పితములు అని అంటారు. వారి దృక్పథంలో, బైబిలు చెప్పు విషయాలు యితర సమాచారాలతో పరిశీలించి సత్యమని తేలినప్పుడు మాత్రమే లేక మానవ జ్ఞానంతో మరియు మానవ వివేచనతో అవి ఏకీభవించినప్పుడు మాత్రమే బైబిలు చెప్పువాటిని నమ్మాలి అని అంటారు.

సంప్రదాయకంగా నమ్మువారు (కంజర్వేటివ్ సంఘాలు),[2] *వాక్యంపై ఆధారపడే ప్రతి స్థానిక సంఘం, బైబిలును నమ్మేవారు,* బైబిలు ముమ్మాటికి దైవప్రేరితం వల్ల వ్రాయబడిందని అంటారు (ప్రతి మాట దైవప్రేరేపితంవల్ల కలిగింది దాన్లో ఎలాంటి పొరపాట్లు లేక స్థిరమైనదని నమ్ముతారు).[3]

లేఖన భాగం గురించి క్రైస్తవులు ఎంతో నిశ్చయమైనదని ఎందుకు నమ్మాలి? ఎందుకనగా ఆది సంఘం బైబిలును నమ్మింది, అపొస్తలులు నమ్మినారు, ప్రభువైన యేసు కూడ లేఖనాలు దైవప్రేరితాలని నమ్మినాడు సుమా! క్రైస్తవులుగా మనం యేసుక్రీస్తు యొక్క అనుచరులం అందువలన లేఖనముల పట్ల ఆయన కెంత నమ్మకముందో మనం కూడ అదే నమ్మకం తప్పక కలిగియుండాలి సుమా! ఆ నమ్మకం, విశ్వాసం యేసు పంపిన అపొస్తలుల ద్వారా కొనసాగింపబడింది. తర్వాత ఆయన యిచ్చిన ప్రధానమైన ఆజ్ఞ, ఆ ఆజ్ఞను శిరసావహించి శిష్యులు, అపొస్తలులు, పరిచర్య చేశారు సువార్త ప్రకటించారు, బోధలు చేశారు తద్వారా సంఘం ఉద్భవించింది. కాబట్టి, ప్రభవు సంఘం యొక్క సభ్యులు లేఖన భాగాల పట్ల మొదటి శతాబ్ద సంఘము వారు వహించిన దృక్పథాన్నే కలిగి ఉండాలి. ఆ దృక్పథం ఏమిటి?

## లేఖనములు దైవ ప్రేరేపితాలు

పాత నిబంధన ప్రవక్తలు అనేక వందల సార్లు "యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు" అంటూ పలికారు. ఉదాహరణగా ఆమోసు 1 మరియు 2, అధ్యాయాలలో గమనించినట్లయితే "యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు" అంటూ ముప్పై ఒక్క వచనాలలో తొమ్మిది సార్లు ప్రస్తావించారు.

ఇదే విధంగా, క్రొత్త నిబంధనలో లేఖనములు దేవుని ద్వారా ప్రేరేపించబడి వ్రాయబడనవని బోధింపబడినది. పౌలు తిమోతికి వ్రాస్తున్నాడు,

> ... దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశమువలన, కలిగిన ప్రతిలేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్షణ చేయుటకును ప్రయోజనకరమై యున్నది (2 తిమోతి 3:15-17).

ఈ యొక్క వాక్య భాగాన్ని బట్టి "లేఖనములన్ని" ...

(1) *దేవుని ద్వారా ప్రేరేపించబడినవి.* అనగా "దేవుడు ఊదినాడు" అని అర్థము - దేవుడు సందేశాన్ని మనుషులకు ఇచ్చాడు, వెంటనే వారు దాన్ని వ్రాసారు.

(2) *ఆత్మీయ మేలు కొరకు ఎంతో అవసరమై యున్నది.*

(3) *అది సంపూర్ణమైనది,* ఎందుచేతనంటే అది దైవజనుడు సన్నద్ధుడై "ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా" సిద్ధపరచునది.

(4) *రక్షణ కొరకు అది ఎంతో అవసరమైనది* (అది "రక్షణార్థమైన జ్ఞానమును ఇస్తుంది").

ఇక్కడ "లేఖనము" అను మాట ఈ భాగములో పాత నిబంధనను సూచిస్తునప్పట్టికి, క్రొత్త నిబంధన కూడ లేఖనములని అంగీకరించబడింది.

> మరియు మన ప్రభువు యొక్క దీర్ఘశాంతము రక్షణార్థమైనదని యెంచుకొనుడి. అలాగు మన ప్రియ సహోదరుడైన పౌలుకూడ తనకు అనుగ్రహింపబడిన జ్ఞానము చొప్పున మీకు వ్రాసి యున్నాడు. వీటిని గూర్చి తన పత్రికలన్నిటిలోను బోధించుచున్నాడు; అయితే వాటిలో కొన్ని సంగతులు గ్రహించుటకు కష్టమైనవి. వీటిని విద్యావిహీనులును, అస్థిరులైనవారును, తక్కిన లేఖనములను అపార్థము చేసినట్లు, తమ స్వకీయ నాశనమునకు అపార్థము చేయుదురు (2 పేతురు 3:15, 16).

"తక్కిన లేఖనములను" అపార్థంచేసినట్లు పౌలు యొక్క రచనలను కూడ ప్రజలు తారుమారు చేస్తున్నారని గ్రహించబడింది, కానీ పేతురు మాత్రం పౌలు యొక్క రచనలను గొప్ప లేఖన భాగాలుగా అంగీకరిస్తున్నాడు సుమా! అందువల్ల, పాత నిబంధన మరియు క్రొత్త నిబంధనలు రెండూ కలిసి "లేఖన భాగలుగా" అంగీకరించబడుతున్నవి.

2 పేతురు 1:20, 21, ఈ విధంగా చదువుతాం,

> ఒకడు తన ఊహనుబట్టి చెప్పుటవలన లేఖనములో ఏ ప్రవచనమును పుట్టదని మొదట గ్రహించుకొనవలెను. ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛనుబట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మవలన ప్రేరేపింప బడినవారై దేవుని మూలముగా పలికిరి.

ఈ విధంగా ప్రవచనం యొక్క ఉనికిని ఈ వచనాలు తెలుపుతున్నాయి. ఈ రచనలు చేసినవారు జరిగిన సంఘటనలు గురించి వారి సొంత అభిప్రాయాలు రాయడం లేదు గాని, దేవుడు వారితో ఏమీ చెప్పాడో అది వ్రాస్తున్నారు. అందువల్ల వారు రచనలన్ని "మానవ చిత్తాన్ని" చెప్పడం లేదు, దానికి బదులుగా పరిశుద్ధాత్ముడు వారిని ఏ విధంగా ప్రేరేపించారో వాటిని మాత్రమే వారు వ్రాసారు.

యేసు చెప్పిన దానిని యోహాను యిలా నమోదు చేశాడు:

> అందుకు యేసు – మీరు దైవములని నేనంటినని మీ ధర్మశాస్త్రములో వ్రాయబడియుండలేదా? లేఖనము నిరర్థకము కానేరదు గదా; దేవుని వాక్యమెవరికి వచ్చెనో వారే దైవములని చెప్పినయెడల – నేను దేవుని కుమారుడనని చెప్పినందుకు, తండ్రి ప్రతిష్ఠచేసి యీ లోకములోనికి పంపినవానితో – నీవు దేవదూషణ చేయుచున్నావని చెప్పుదురా? (యోహాను 10:34-36).

యేసు కూడా దీన్ని ఈ సందర్భంలో "దేవుని వాక్కు" అంటూ ప్రస్తావించాడు, అంతే గాక "లేఖనములు నిరర్థకం కానేరదు" అని చెప్పాడు. దేవుని వాక్కు సంపూర్ణమైనది మరియు ఆఖరిది. ఎవరు కూడా దాన్ని మార్చకూడదు అని ఖచ్చితంగా చెప్పాడు, లేఖన భాగాలనేవి కేవలం అధికారం కలవి మరియు ప్రేరేపించబడినవి అంటూ యేసు నమ్మాడు!

కొందరు ఈ *సందేశముతో* ఏకీభవించి నప్పటికీ వ్యక్తిగతంగా చెప్పబడిన "మాటలు" మాత్రం ప్రేరేంపించబడినవి కాదని వాదిస్తారు. బైబిల్లోని వచనాలు "ప్రేరేపించబడినవి" కాదని అంటారు. ఏదిఎలావున్నా గలతీయులకు 3:16లో పౌలు ఇలా అంటున్నాడు, "అబ్రాహామునకును అతని సంతానమునకను వాగ్దానములు చేయబడెను; ఆయన అనేకులను గూర్చి అన్నట్టు – సంతానములకును అని చెప్పక ఒకని గూర్చి అన్నట్టే – నీ సంతానమునకును అనెను; ఆ సంతానము క్రీస్తు." ఈ వచనములో ఒక పదానికి వున్న మాటల సముదాయాన్ని గురించి పౌలు వాదిస్తున్నాడు, అది పాత నిబంధనకు సంబంధించింది. వాస్తవానికి లేఖన భాగాల్లోనీ ప్రతీ మాట ప్రతి పొల్లు దైవ ప్రేరితాలని అతడు బాగుగ నమ్ముచున్నాడు.

దీనికి మరొక ఋజువు హెబ్రీయులకు 1:1, 2. "పూర్వకాలమందు నానా సమయములలోను నానా విధములుగాను ప్రవక్తలద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను. ఆయన ఆ కుమారుని సమస్తమునకును వారసునిగా నియమించెను. ఆయన ద్వారా ప్రపంచములను నిర్మించెను." "దేవుడు మాట్లాడాడు సమా!" సర్వశక్తిమంతుడైన దేవుడు అనగా ఈ ప్రపంచాన్ని సర్వసృష్టిని నిర్మించినవాడు తన యొక్క చిత్తాన్ని మానవునికి తెలియజేశాడు సుమా! ఈ రచయిత ఇంకా ఇలా అంటున్నాడు, గతంలో "ప్రవక్త"ల ద్వారా మాటలాడినాడు అందుచేత పాతనిబంధన ప్రవక్తల ద్వారా చెప్పబడిన మాటలు దేవోక్తులు. అతను యింకా ఇలా చెప్పాడు, ఈ సంఘ యుగంలో ఈనాడు దేవుడు తన కుమారుడైన యేసు క్రీస్తు ద్వారా మాట్లాడుచున్నాడు. యేసు ప్రభువు ఏమి చెప్పాడు, తన అపొస్తలులను మరియు సువార్తీకులను ప్రేరేపించి ఏమి వ్రాయునట్లుగా చేశాడో అవన్నీ దైవ ప్రేరేపితాలని స్పష్టంగా అర్థమవుతుంది.

ఈ క్రొత్త నిబంధనలోని అపొస్తలుల రచనలన్నీ దైవప్రేరపితమని గ్రహించావా? పౌలు ఇలా అంటున్నాడు,

> ఆ హేతువుచేతను, మీరు దేవునిగూర్చిన వర్తమాన వాక్యము మావలన అంగీకరించినప్పుడు, మనుష్యుల వాక్యమని యెంచక అది నిజముగా ఉన్నట్టు దేవుని వాక్యమని దానిని అంగీకరించితిరి గనుక మేమును మానక దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము. ఆ వాక్యమే విశ్వాసులైన మీలో కార్యసిద్ధి కలుగజేయుచున్నది (1 థెస్సలోనీకయులకు 2:13).

పౌలు *చెప్పుతున్నది* "దేవుని వాక్కు" అని అనినట్లుయితే అది కేవలము నిజంగా "దేవుని వాక్కు," అని తప్పని సరిగా నమ్మవలసినదే. ఈ ఇదే విధంగా క్రొత్త నిబంధనలోని రచనలన్నీ "దేవుని వాక్కుగా" గుర్తించవలసినదే.

ఈ వాక్య భాగాలన్నీ బైబిలు అంతయు దైవ ప్రేరేపితమని మనము గ్రహించేలా చెస్తుతున్నాయి సుమా! క్రీస్తును నిజంగా అనుసరించే వారంతా ఈ యొక్క ప్రధాన సిద్ధాంతాన్ని తప్పక నమ్ముతారు. వారంతా లేఖన భాగాలను ఎంతో అధికారం గలవిగా నిర్ధారిస్తారు.

కొన్ని సార్లు బైబిలు లేఖన భాగమును ఈ విధంగా స్పష్టం చేస్తుంది. అదేమనగా, *బైబిలంతయూ దేవుని ప్రేరేపణ ద్వారా వ్రాయబడినదని దానిలోని ఆజ్ఞలుగల క్రొత్త నిబంధన ఈ దినాల్లో మనకు వర్తిస్తున్నాయని స్పష్టంగా చెపుతున్నాయి. పాత నిబంధనలో ఉన్న ఆజ్ఞలు ఈ రోజున మనకు వర్తించవు.* పౌలు ఇలా అన్నాడు, "క్రీస్తునొద్దకు మనలను నడిపించుటకు ధర్మశాస్త్రము మనకు బాలశిక్షకుడాయెను. అయితే విశ్వాసము వెల్లడియాయెను గనుక ఇక బాలశిక్షకుని క్రింద ఉండము" (గలతీయులకు 3:24, 25). దేవుని ప్రజలు ధర్మశాస్త్రాన్ని అనుసరిస్తూ జీవించనవసరం లేదు (చూడండి కొలొస్సయులకు 2:14; ఎఫెసీయులకు 2:15; హెబ్రీయులకు 8:6–13; 10:9). అయినప్పటికి క్రైస్తవులు పాత నిబంధన క్రింద లేరు, అన్నట్లయితే అది విలువ లేనిదని కాదు. ధర్మశాస్త్రము మనలను శాసించినప్పటికి మేలైనది దాన్ని చదవడం ఎంతైనా (2 తిమోతి 3:16, 17; రోమీయులకు 15:4; 1 కొరింథీయులకు 10:11 కూడా చూడండి).

## బైబిలు పరిశుద్ధమైనది,<br>అమూల్యమైనది మరియు శక్తివంతమైనది

ఎవరైతే బైబిలు దేవుని వాక్కు అని నమ్ముతారో వారు ఈ క్రింది సత్యాలను కూడా నమ్ముతారు:

*బైబిలు పరిశుద్ధమైనది;* అందుకే దానిని, *"పరిశుద్ధ గ్రంథమని"* పిలుస్తారు. ఇది దేవుని పుస్తకము. ఇది పరిశుద్ధమైనది కాబట్టి ఎవరూ దీన్ని నాశనం చేయలేరు (మత్తయి 24:35; 1 పేతురు 1:23–25). ఇది దేవుని వాక్యము కాబట్టి దానికి గౌరవ ప్రతిష్ఠలు ఆపాదించాలి. ప్రజలు ఈ బోధలను వారికనుగుణంగా సరిచేసుకోవడానికి వీలులేదు (గలతీయులకు 1:8, 9; ప్రకటన 22:18, 19; 2 యోహాను 9).

*బైబిలు అమూల్యమైనది.* దేవుని వాక్యము కాబట్టి మనము దాన్ని ప్రేమించాలి (కీర్తనలు 119:113). కీర్తనాకారునికి ఇది ఏమైయున్నదో మనకి కూడా అదే విలువ కలిగి వుంటుంది. అతడు ఈ విధంగా అన్నాడు, "బంగారంకంటెను కోరదగినవి" మరియు "తేనెకంటెను మధురమైనవి" (కీర్తనలు 19:10).

*బైబిలుశక్తి వంతమైనది.* "దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులగల యెటువంటి ఖడ్గముకంటెను వాడిగలది" (హెబ్రీయులకు 4:12). దానికి శక్తి కలదు:

- *దేవుని రాజ్యము* బోధించబడినప్పుడు *అభివృద్ధి* పొందుచున్నది (లుకా 8:11).
- ఎవరైతే విధేయులవుతారో *వారిని రక్షిస్తుంది* (1 పేతురు 1:22–25; యాకోబు 1:21).

- *క్రైస్తవులను ఆత్మీయులుగా అభివృద్ధి పరుస్తుంది.* దేవుని పిల్లలు వాగ్దానాలను సొంతం చేసుకోటానికి దోహదం చేస్తుంది (అపొస్తలుల కార్యములు 20:32).
- *క్రీస్తు అనుచరులు శోధనను జయించుటకు సహాయపడుతుంది* (మత్తయి 4:4, 7, 10).
- *ఇది, ఒక ఆయుధమువలె క్రైస్తవులకు సహాయపడుతుంది.* దుష్ట శక్తులతో యుద్ధము చేయడానికి సహకరిస్తుంది (ఎఫెసీయులకు 6:17).
- *అవిశ్వాసులను మార్చి వేస్తుంది* (మార్కు 16:15, 16; మత్తయి 28:18–20; రోమీయులకు 1:16).

### ముగింపు

బైబిలు దేవుని ప్రేరేపితమని క్రైస్తవులు నమ్మాలి. ఏది ఎలాగైనా సత్యాన్ని అనుసరించేతంట వరకు ఏ మేలు జరుగదు. యాకోబు ఇలా అంటున్నాడు, "మీరు వినువారు మాత్రమైయుండి మిమ్మును మీరు మోసపుచ్చుకొనకుండ, వాక్యప్రకారము ప్రవర్తించువారునై యుండుడి" (యాకోబు 1:22, 25; 2:20 చూడుము).

బైబిలు గనుక దైవ ప్రేరేపితమని నిజంగా మనం నమ్మితే మనము ఏమి చేయాలి? మొదటిగా, మనము దేవుని వాక్యన్ని మాత్రమే బోధించడానికి కృషి చేయాలి, మరియు ఏదైనను దేవుని వాక్కు కానట్లయితే దాన్ని త్యజించాలి సుమా!

రెండవదిగా, మన శక్తి కొలది దేవుడు చెప్పిన సూచనలను మాత్రమే అనుసరించడానికి నిశ్చయించుకోవాలి. ఆ ఆజ్ఞలు కేవలము సలహాలు మాత్రమే కాదు లేదా మన సొంతగా ఆ ఆజ్ఞలను ఎన్నుకోకూడదు కేవలము దేవుడు చెప్పిన వాటినే చేయడానికి నిశ్చయించుకోవాలి. దేవుడు కూడా తన ఉద్దేశాల ప్రకారమే నడవాలని కోరుకుంటున్నాడు. అందువలన ఎంతో తగ్గింపుతో బైబిలును మనం చదవాలి మరియు "నీ దాసుడు ఆలకిస్తున్నాడు, మాటలాడు ప్రభువా" అంటూ సమూయేలు పలికినట్టు చెప్పవలయును (1 సమూయేలు 3:9, 10 కూడా చూడుము; KJV). దేవుని వాక్యములో మనం ఏమీ చదువుకున్నామో అది చేయడానికి మనము నిశ్చయించుకోవాలి.

నేను ఒక సంఘములో మాట్లాడుతూ పై తరగతుల విద్యార్థులను గమనించేవాడిని అక్కడ పట్టభద్రులు హాజరయ్యేవారు, యువకులందరికి బైబిలు ఇవ్వబడింది. దాని మీద ఈ విధంగా వ్రాయబడింది:

> మీరు పట్టభద్రులయినందుకు మిమ్మల్ని అభినందిస్తున్నాము! ప్రత్యేక సమయాన్ని ఆధారం చేసుకొని మీరు ఈ బైబిలును స్వీకరించండి క్రమముగా చదవండి, శ్రద్ధగా చదవండి, వాక్యాన్ని ప్రేమించండి, విధేయత చూపండి, ప్రేమించండి, మీ తరువాత జీవితాన్ని దీని ద్వారా సరిచేసుకోండి.

బైబిలు అనగా దేవుని వాక్కు మనకి ఇవ్వబడింది. దాన్ని మనం చదవాలి, ధ్యానించాలి, ప్రేమించాలి, విధేయత చూపాలి, నమ్మాలి. అది మన జీవితాలను మార్చే దేవుని వాక్కని నమ్మాలి.

సూచనలు

[1]ఇది విక్టర్ హ్యూగో ఫలికిన పదజాలంగా పరిగణించబడింది. దీనికి పదాలనను సరించి చేయగ్గ సరైన అనువాదం యిలా వుంటుంది “దొమ్మిగావచ్చి పైన పడుతున్న గొప్ప సైన్య సమూహన్నయినా ఎదుర్కొనవచ్చుగాని, దొమ్మిగా వచ్చే ఆలోచనలను మాత్రం ఎదుర్కోలేం” (Victor Hugo, *The History of a Crime: The Testimony of an Eye-Witness,* trans. T. H. Joyce and Arthur Lockyer [London: Sampson Low, Marston, Searle, & Rivington, 1878], 4:243). [2]“సంప్రదాయ కర్తలు” లేదా “ఎవాంజిలికల్స్” వారు ప్రొటస్టాంటులు అనబడవచ్చు (లేదా కెథోలిక్కులు కానివారు) లేఖన భాగాలు చెబుతున్న వాటికి పూర్తి విధేయత చూపుతూ బైబిలు నిజంగా ప్రేరేపితమైనదని బావిస్తారు. వారికి విభిన్నంగా వున్నవారు, “లిబరల్స్” అని లేదా “మెయిన్‌లైన్” ప్రొటస్టాంటలు, బైబిలు ప్రేరేపితమని మాత్రం నమ్మరు. [3]ఈ దృక్పృథాన్ని బట్టి చూస్తే లిఖిత పూర్వకమైన గ్రాంథాలన్ని బైబిలులోని ప్రతిపుస్తకం దైవ ప్రేరేపితమని, నమ్మకమైనదని గ్రహించనగును, ఈ లేఖన భాగాలన్ని కొన్నివందల సంవత్సారాలుగా దైవప్రేరేపితలైనవారు వ్రాసిన వాటి దైవప్రేరేపితులు కానివారు స్వయంగా వారి స్వహస్తాలతో వ్రాశారు. కాపి చేయునప్పుడు కొన్ని తప్పిదములు దొర్లినా, అవి బైబిలు బోధలుపై ఎలాంటి ప్రభావాలు చూపలేదు.